


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 76 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మంగళవారం 27 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 76 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST TUE 27 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# ఎర్రకోటపై మువ్వన్నెల రెపరెపలు



వివరాలు 2లో..

## రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక

- గణతంత్ర దినోత్సవ పరేడ్ జాతీయ గర్వానికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు
- పరేడ్ మన ప్రజాస్వామ్య బలాన్ని, వారసత్వ సంపదను చాటిచెప్పిందని ప్రశంస
- వేడుకల అనంతరం సంప్రదాయాన్ని పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచిన ప్రధాని
- ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన మోదీకి ఘన స్వాగతం
- భారత భద్రతా వ్యవస్థల శక్తిసామర్థ్యాలు అద్భుతమని కొనియాడిన ప్రధాని

- రాష్ట్రపతి బగ్గీలో కర్తవ్యపథ్‌కు ద్రౌపది ముర్ము
- జాతీయ జెండానుఆవిష్కరించిన రాష్ట్రపతి
- 21 గన్ సెల్యూట్ గౌరవ వందనం
- ప్రత్యేక ఆకర్షణగా మోదీ తలపాగా





## కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

- ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చిని ప్రారంభించిన మంత్రి
- దేవుడు పెట్టే పరీక్షలను జయించే శక్తిని కూడా ఇస్తాడని ఉద్బోధ
- కులమతాలకు అతీతంగా ఐక్యంగా పనిచేసి అభివృద్ధి సాధిద్దామన్న లోకేశ్
- కష్టాల్లో ఉన్న తోటివారికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందని వ్యాఖ్య

అందరూ ఐక్యంగా, కలిసికట్టుగా పనిచేస్తే మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవచ్చని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సోమవారం నాడు మంగళగిరి పట్టణంలోని ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం

- మిగతా 2లో



## భారత్‌తో మాది చారిత్రక బంధం

### రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపిన ట్రంప్

- భారత రిపబ్లిక్ డే
- ప్రపంచంలోనే పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్యాల మధ్య చారిత్రక బంధం ఉందన్న ట్రంప్
- భారతీయులకు విషెస్ చెప్పిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో
- ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళతామని వెల్లడి

- మిగతా 2లో



## భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..

### తగ్గనున్న కార్ల ధరలు!

- విజయవంతమైన భారత్ ప్రపంచానికి ఎంతో మేలు చేస్తుందన్న ఈయూ అధ్యక్షురాలు
- భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందానికి రంగం సిద్ధం
- ఈ ఒప్పందంతో 200 కోట్ల మందితో అతిపెద్ద మార్కెట్ ఏర్పాటు
- యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలు భారీగా తగ్గే అవకాశం

- మిగతా 2లో



# అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్

- భద్రతా దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్
- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రభుత్వం సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్న అబ్దుల్ నజీర్
- 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడి

చరిత్రలో తొలిసారి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో గణతంత్ర దిన వేడుకలను నిర్వహించారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకలు ప్రభుత్వ ప్రతిష్ఠను చాటేలా సాగాయి. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అధికారిక గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఇండియన్ ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, కర్నూల్ ఏపీఎస్పీ రెండో బెటాలియన్ సహా వివిధ భద్రతా దళాలు గవర్నర్‌కు గౌరవ వందనం అందించాయి.

వివరాలు 2లో..





## అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు అద్భుతం



- ఈ వేడుకలు రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టాయన్న పవన్
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి విశ్వనగరం అవుతుందని ఆకాంక్ష
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉంటుందని హామీ

- మిగతా 2లో

## విజయవాడ లోక్ భవన్ లో 'ఎట్ హోం'... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ ఆధ్వర్యంలో 'ఎట్ హోమ్'
- వివిధ రంగాల ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులతో సందడిగా లోక్ భవన్
- ఆత్మీయ పలకరింపులతో ఆహ్లాదకరంగా సాగిన కార్యక్రమం
- కట్టుదిట్టమైన భద్రత నడుమ ఘనంగా ముగిసిన తేనీటి విందు

- మిగతా 2లో



## బీసీ కార్డు వాడినంత మాత్రాన అమాయకుడైపోతాడా?



### జోగి రమేశ్ పై వాసంశెట్టి ఫైర్

- కల్తీ మద్యం కేసులో బెయిల్ పై విడుదలైన జోగి రమేశ్
- ఏ ప్రమాణానికైనా సిద్ధమన్న రమేశ్
- అడ్డంగా దొరికిపోయి దొంగ ప్రమాణాలు చేస్తే ఎలాగన్న వాసంశెట్టి

- మిగతా 2లో



## చిన్నారి ప్రాణాలు తీసిన చైనా మాంజా

- కూకట్‌పల్లిలో మాంజా కారణంగా ఐదేళ్ల బాలిక మృతి
- ఇద్దరు కుమార్తెలతో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఘటన
- బాలిక మెడకు చుట్టుకుని కిందపడి అక్కడికక్కడే మృతి

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# బహుముఖ ప్రజ్ఞాశాలి పోతుకూచి

పోతుకూచి సాంబశివరావు బహుముఖ ప్రజ్ఞాశాలి. పద్య వచన గేయ కవిగా, రచయితగా, న్యాయవాదిగా, అనువాదకునిగా, పత్రికా రచయితగా, నటునిగా, నాటక కర్తగా, లఘు కవితా ప్రక్రియ ప్రారంభకునిగా, సాహితీ సంస్థల వ్యవస్థాపక బాధ్యునిగా, మహా సభల నిర్వాహకునిగా, జర్నలిస్టుగా, సంపాదకునిగా...ఇలా చెప్పుకుంటూ పోతే...అసమాన ప్రతిభ కనబరిచి, బహుముఖీన, అగణిత సేవలు అందించిన ప్రతిభా శాలి ఆయన. తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు గ్రామంలో పోతుకూచి నరసింహమూర్తి, సూరమ్మ దంపతులకు 1927, జనవరి 27వ తేదీన జన్మించాడు. ప్రాథమిక విద్య కోటిపల్లి, ఆలమూరు గ్రామాలలో, ఉన్నత పాఠశాల విద్య రామచంద్ర పురంలో, కళాశాల విద్య కాకినాడలో చదివాడు. హైదరాబాదులో ఎల్.ఎల్.బి. చదివి న్యాయవాదిగా వృత్తిని కొనసాగించాడు. కథా రచయితగా దాదాపు 350 కథలు వ్రాశాడు. అయన కథలు ఆంధ్రపత్రిక, కిన్నెర, యువ, ఆంధ్రప్రభ, పుస్తకం, కృష్ణాపత్రిక, ఆంధ్రప్రదేశ్, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, అనామిక, చిత్రగుప్త, భారతి, తెలుగు స్వతంత్ర మొదలైన పత్రికలలో ప్రచురింప బడ్డాయి. ఈ కథలు సాంబశివరావు కథలు (6 సంపుటాలు), శేఖరం కథలు, ఏడుప్రశ్నలు, కొత్త విలువల బ్రతుకు, పోతుకూచి కథలు, ఎదురు ప్రశ్నలు, నవకథంబం, మందారాలు, విక్రమ, వేదప్రియ, హైదరాబాదులో, బ్రతుకుల పతనం పేర్లతో పుస్తక రూపంలో వెలువడ్డాయి. అయన కథలు హిందీ, కన్నడ, తమిళ, రష్యన్, జర్మనీ, ఆంగ్ల భాషల్లోకి అనువదించ బడ్డాయి. ఇతని కథలపై చలం ప్రభావం కనిపిస్తుంది. అయన ఐదు నవలలు వ్రాశాడు. "అన్వేషణ" నవలకు మద్రాసు తెలుగు భాషాసమితి నిర్వహించిన పోటీలో ప్రథమ బహుమతి వచ్చింది. ఆధునికాంధ్రుల సాంఘిక జీవితాన్ని ఈ నవల చక్కగా చిత్రించింది. దీనిని మద్రాసు విశ్వవిద్యాలయం బి.ఎ.లో "ఉపవాచకం"గా నిర్ణయించింది. "ఉదయ కిరణాలు" నవల 1956లో ఆంధ్ర సచిత్రవార పత్రిక నడిపిన పోటీలో ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఈ నవల 1967లో రష్యన్ భాషలోకి అనువదించ బడింది. ఏడురోజుల మజిలీ శృంగార రసప్రధానమైన నవల. చలమయ్య షష్టిపూర్తి, నీరజ ఆయన ఇతర నవలలు. పోతుకూచి సాంబశివరావు స్వయంగా నటుడు. నాటకకర్త కూడా. అయన వ్రాసిన హంతకులు నాటకం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమిచే ఉత్తమ నాటకంగా ఎంపిక కాబడింది. "పల్లె కదిలింది" నాటకం ఆంధ్రదేశం నలుమూలలా ప్రదర్శించ బడింది. దొంగ–దొర, ఇదీ తంతు, ఏడు సున్నాలు, ప్రతి ధ్వనులు, పెళ్ళి పిలుపు, రెండు నాలికలు, అద్దెకొంపలో ఒక నెల, ఒన్ టూ త్రీ ఫోర్, ఏం ప్రేమలో ఏం గొడవలో, అంతరించే అంతరాలు, దీన్ దయాళ్‌గారి దేవుడిలో, సరిహద్దుల్లో, చుట్టాల రభస, అంత్య క్రియలు మొదలైనవి ఇతడు వ్రాసిన ప్రసిద్ధమైన నాటకాలు/నాటికలలో కొన్ని. ప్రతిధ్వనులు అనే నాటికల సంపుటి ప్రచురించాడు. పద్యకవిగా, వచనకవిగా, గేయకవిగా ప్రసిద్ధుడైనాడు. మొదటి పద్య రచన కాలేజీ పోటీలలో బహుమతి గెలుచుకొంది. రాసి–సిరా, అనురాగం – అను – రాగం, సామ్బశివానందలహరి, పోతుకూచీయం, శిఖరాలు, అగ్నినాదాలు, చైతన్య కిరణాలు మొదలైన కవితా సంపుటాలు పదికి పైగా వెలువరించాడు. అనేక కవితా సంకలానాల్లో, కవి సమ్మేళనాల్లో ఆయన పాల్గొన్నాడు. అనేక పత్రికల్లో కవితలు వెలువడ్డాయి. ఇతర భాషా సాహిత్య కవితలను తెలుగులోనికి అనువాదం చేశాడు. చుక్కలు అన్న నూతన "లఘు కవితా ప్రక్రియ"ను ప్రారంభించిన గొప్పతనం ఆయనదే. అనువాదకుడిగా గొప్ప కృషి చేశాడు.ఆలిండియా రేడియో నిర్వహించిన "జాతీయ కవి సమ్మేళనం", గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన కవి సమ్మేళనాలలోని ఆంగ్ల కవితలు, కొంకణి, కన్నడ, ఒరియా, మరాఠీ, హిందీ, నేపాలీ కవితలు అనేకం తెలుగులోకి అనువదించాడు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన "ఆలిండియా అనువాదకుల వర్క్‌షాప్"లో ప్రముఖ పాత్ర వహించాడు. దక్షిణ భారత భాషలకు సంబంధించి సాహిత్య అకాడమీ నిర్వహించిన అనువాదకుల వర్క్‌షాప్‌లలో కూడా పోతుకూచి ప్రముఖంగా నిలిచాడు. అమెరికా రీజనల్ ఆఫీస్ (మద్రాస్) వారికి సంబంధించిన 'వాట్ డూ యు నో అబౌట్ లేబర్' అన్న పుస్తకాన్ని తెలుగులోనికి అనువాదం చేశాడు. నేషనల్ బుక్‌ట్రస్ట్ వారి ఆంగ్ల బాల సాహిత్యాన్ని ఎక్కువ శాతం మేరకు తెలుగు లోకి అనువాదం చేసిన ఘనత ఆయనదే. కన్నడ రచయిత సి.కె.నాగరాజారావు రాసిన ప్రముఖ కన్నడ నాటకం 'సంకోలు బసవన్న' కూడా ఆంధ్రీకరించాడు. హిందీ భాషలో భీమసేన్ నిర్మల్ వ్రాసిన 'హిందీకి– అచ్చీ– కహా నియా'కు అనువాదం వెలువరించాడు. వచన కవితా రీతులను అనువాదాలతో సహా 1977లో ప్రచురించాడు. సాంబశివరావు కార్యక్రమాల నిర్వాహకుని గా పేరు తెచ్చుకున్నాడు.

హైదరాబాదు సాహిత్య సంస్థ నిర్మాణ దక్షుడిగానే కాకుండా "నవ్య సాహితీ సమితి, ఆంధ్ర విశ్వసాహితి" అనే సంస్థలను నెల కొల్పాడు. "అఖిల భారత తెలుగు రచయితల మహాసభ"లను తొలిసారిగా 1960లో హైదరాబాదులో, 1963లో రాజమండ్రిలోన, 1967లో తిరుపతి, 1969,1971లలో తిరిగి హైదరాబాదులోను ఘనంగా నిర్వహించాడు. 1965లో ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలు హైదరాబాదులో నిర్వహించాడు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంకు కార్యదర్శిగా పనిచేసి ఆసంస్థ వజ్రోత్సవాలు విజయ వంతంగా నడిపాడు. మొదటి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులలో ఒకడిగా ఉన్నాడు. ఇతనికి ఇతర సాహిత్య సంస్థలతో సంబంధాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడెమీ సభ్యుడిగా, ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం సలహా సంఘ సభ్యుడిగా, ఆంధ్ర మహిళాసభ సాహిత్య నిర్వాహక మండలిలో సభ్యునిగా, కేంద్ర సాహిత్య అకాడెమీ సలహా సంఘ సభ్యుడిగా సేవలను అందించాడు. 1959లో బరోడాలో జరిగిన అఖిల భారత రచయితల మహాసభలలో పాల్గొన్నాడు. 1961లో మద్రాసులో యునెస్కో ఏర్పాటు చేసిన సదస్సులో దక్షిణ భారతదేశం తరఫున పాల్గొన్నాడు. మారిషస్ దీవులలోని ఆంధ్రుల గురించి తెలుసు కోవడానికి, వారితో సాంస్కృతిక సంబంధాలను నెలకొల్పడానికి మారిషస్ సందర్శించాడు. సంపాదకునిగా, జర్నలిస్టుగా తనదైన ముద్ర వేశాడు. విశ్వరచన, విశ్వ, యూనిలిట్ మొదలైన పత్రికలను నడిపాడు. యువ కవులను, రచయితలను ప్రోత్సహించాడు. దక్కన్ క్రానికల్ ఆంగ్ల దినపత్రికలో 'ది తెలుగు వరల్డ్' అనే శీర్షికతో తెలుగు సంస్కృతి సాహిత్యాలపై అనేక వ్యాసాలు వ్రాశాడు. ఆంధ్రప్రతిక (దినపత్రిక) లో 'న్యాయం', 'చట్టం' గురించి సామాన్యులకు అర్థమయ్యేలా అందరికీ న్యాయం అనే శీర్షికతో పలు వ్యాసాలు వ్రాశాడు. ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ ప్రచురించే నాట్యకళ మాస పత్రికకు సహాయ సంపాదకత్వం వహించాడు. ఏ.పి.టైమ్స్ ఆంగ్ల పత్రికలో దాదాపు సంవత్సరం పైగా వివిధ సాహిత్య విషయాలు, సభలు, సమావేశాలు గురించి రిపోర్టింగ్ చేశాడు. 'సిటిజన్స్ ఈవినింగ్' అనే పత్రిక ద్వారా వారం వారం జ్యోతిష ఫలితాలు ఆంగ్లంలో ప్రచురించాడు.

## విజయవాడ లోక్ భవన్ లో 'ఎట్ హోం'... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్‌లో 'ఎట్ హోమ్' కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సాంప్రదాయ తేనీటి విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాజ్యాంగ అధిపతులు, పరిపాలన, న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖులు ఒకేచోట చేరడంతో ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన అర్ధాంగి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమం ప్రారంభంలో పోలీస్ బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించగా, ఆహూతులందరూ గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పలువురు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వేదికపై నుంచి కిందకు వచ్చి ఇతర అతిథులతో కలిసిపోయారు. స్వాతంత్ర్య సమరయోధులతో ప్రత్యేకంగా ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పద్మ పురస్కార గ్రహీతలు, కళాకారులు, క్రీడాకారులతో ఆత్మీయంగా పలకరించారు. నేతల మధ్య సరదా సంభాషణలతో లోక్ భవన్ ప్రాంగణమంతా ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా లోక్ భవన్‌ను విద్యుత్ దీపాల అలంకరణలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న అధిపతులంతా ఒకేచోట చేరిన ఈ కార్యక్రమం, రాష్ట్రంలో పరిపాలన సామరస్యాన్ని ప్రతిబింబించింది. గత ఏడాది కాలంలో రాష్ట్రం సాధించిన ప్రగతి, గణతంత్ర స్ఫూర్తి గురించి పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య దాదాపు గంటన్నర పాటు సాగిన ఈ 'ఎట్ హోమ్' కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

# ఎర్రకోటపై మువ్వన్నెల రెపరెపలు

ఢిల్లీ : గణతంత్ర వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంగరంగ వైభవంగా సాగాయి. రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము.. ముఖ్య అతిథులతో కలిసి సంప్రదాయ 'రాష్ట్రపతి బగ్గీ'లో కర్తవ్య పథ్కు చేరుకున్నారు.జాతీయ జెండాను ఆవిష్కరిం చిన అనంతరం, 21 గన్ సెల్యూట్తో గౌరవ వందనం స్వీకరించారు. ఈ ఏడాది యూరోపి యన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించిం ది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పా ల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్డెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా. ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్లతో అది ఆకర్ష ణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్ర దాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్ర తిబింబించింది. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ! ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్సూ టస్కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు. ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు.

**ఆకట్టుకున్న సిందూర్**

'ఆపరేషన్ సిందూర్'లో వాడిన పలు స్వదేశీ ఆయుధ వ్యవస్థల ప్రదర్శన ఈ సారి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలిసారి బ్యాటిల్ ఆరే ఫార్మాట్'లో మన సైన్యం ఈ కవాతు లో పాల్గొంది. అంటే యుద్ధ క్షేత్రంలో పాల్గొంటున్నట్లుగా మన ఆయుధాలు, నిఘా వ్యవస్థలు, బలగాలను ఈ పరేడ్లో ప్రదర్శించారు. 'ఆపరేషన్ సిందూర్' థీమ్తో రూపొందించిన భారత సైన్యం శకటం మరింత ఆకట్టుకుంది. త్రివిధ దళాల సమన్వయం ఎంత శక్తిమంతంగా ఉంటుందో చాటిచెప్పేలా దీన్ని రూపొందించారు. బ్రహ్మోస్, ఆకాశ్ ఆయుధ వ్యవస్థలు, 300 కి.మీ. దూరం వరకు లక్ష్యాలను ఛేదించగలిగే 'సూర్యాస్త్ర' రాకెట్ లాంచర్ వ్యవస్థ, యుద్ధట్యాంకు అర్జున్ వంటివి ఈ పరేడ్లో ప్రదర్శించారు. కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్, శక్తిబన్ రెజిమెంట్, రెండు మూపురాల ఒంటెలు, జన్స్కార్ గుర్రాలు వంటివి తొలిసారిగా కవాతులో పాల్గొన్నాయి.

# రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక: ప్రధాని మోదీ

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన అద్భుతమైన పరేడ్ ముగిసిన అనంతరం, ఈ వేడుకలు "దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక" అని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ వేడుకల ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య బలం, సాంస్కృతిక వారసత్వ సంపద, దేశాన్ని ఏకతాటిపై నిలిపే ఐక్యత ప్రదర్శితమయ్యాయని ఆయన పేర్కొన్నారు. దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంతో, గర్వంతో జరుపుకుందని ప్రధాని తెలిపారు. "గణతంత్ర దినోత్సవ పరేడ్, భారతదేశ అద్భుతమైన భద్రతా వ్యవస్థను ప్రదర్శించింది. ఇది మన దేశ సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యం, పౌరులను రక్షించడంలో మనకున్న అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని మోదీ మరో పోస్ట్‌లో వివరించారు. మన భద్రతా దళాలు నిజంగా దేశానికి గర్వకారణమని ఆయన కొనియాడారు.పరేడ్ ప్రారంభానికి ముందు, ప్రధాని మోదీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతో గణతంత్ర వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పరేడ్‌లో భారత సైన్యం తొలిసారిగా 'బ్యాటిల్ అర్రే' ఫార్మాట్‌లో తమ యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించింది. స్వదేశీ ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలతో పాటు, వివిధ రాష్ట్రాలు, మంత్రిత్వ శాఖలకు చెందిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కర్తవ్యపథ్‌లో కనువిందు చేశాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా ప్రధాని మోదీ పరేడ్ ముగిశాక ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచారు. ఆయన చాలా దూరం నడుస్తూ, ఇరువైపులా ఉన్న ప్రేక్షకులకు అభివాదం చేశారు. ప్రధానిని చూసిన ప్రజలు 'భారత్ మాతా కీ జై', 'మోదీ–మోదీ' నినాదాలతో హోరెత్తించారు. చేతిలో త్రివర్ణ పతాకాలు పట్టుకుని, ఉత్సాహంగా ఆయనకు స్వాగతం పలికారు. చిన్నారులు కుర్చీలపైకి ఎక్కి మరీ ప్రధానిని చూసేందుకు ఆసక్తి చూపారు. కొంత దూరం నడిచిన తర్వాత, ప్రధాని తన వాహనంలోకి ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రాజస్థానీ సంప్రదాయ తలపాగా, నెమలి ఈకల అలంకరణతో మోదీ తన ప్రత్యేకమైన వస్త్రధారణతో మరోసారి ఆకట్టుకున్నారు.

# అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు అద్భుతం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు అద్భుతంగా జరిగాయని, ఈ కార్యక్రమం రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన సోమవారం తన స్పందనను తెలియజేశారు.నేలపాడులోని పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చిందని పవన్ పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని చక్కగా ప్రతిబింబించాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు వివరించారు. ఈ వేడుకల వేదికపై నుంచి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసిందని కొనియాడారు.

భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకువెళతామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు

- మొదటి పేజి తరువాయి

వేడుకల అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం పది సూత్రాల ప్రణాళికతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. సామాజిక పెన్షన్లకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చి 63 లక్షల మందికిపైగా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చుతున్నట్లు వెల్లడించారు. 'దీపం' పథకం ద్వారా పేద మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ఆర్థిక భారం తగ్గించామని తెలిపారు.ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు అమలు చేస్తున్నామని గవర్నర్ చెప్పారు. నీటి భద్రతను ప్రధాన విధానంగా తీసుకుని పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం 'పొలం పిలుస్తోంది', 'రైతన్న మీ కోసం' వంటి కార్యక్రమాల ద్వారా నేరుగా మద్దతు అందిస్తున్నామని పేర్కొన్నారు.రవాణా రంగంలో రోడ్డు, రైల్వే, జల రవాణాకు సమాన ప్రాధాన్యం ఇస్తూ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని, గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని పూడ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధితో పాటు విశాఖను ఎకనామిక్ జోన్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీల అమలుతో వినియోగదారులపై భారం తగ్గించామని వివరించారు.

ఎంఎస్ఎంఈల ప్రోత్సాహం, ప్లగ్ అండ్ ప్లే విధానం, టూరిజం పాలసీ 202429 అమలు, స్వచ్ఛ ఆంధ్ర సేఫ్ ఆంధ్ర కార్యక్రమాలు, అమరావతి క్వాంటమ్ వ్యాలీ, ఏఐ టెక్నాలజీపై దృష్టి వంటి అంశాలను గవర్నర్ ప్రస్తావించారు. 2047 'స్వర్ణ ఆంధ్ర' విజన్‌తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా విశాఖపట్నం, విజయవాడల్లో మెట్రో రైల్ ప్రాజెక్టులపై కూడా దృష్టి పెట్టినట్లు తెలిపారు.మొత్తంగా అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్రానికి కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టుగా, అభివృద్ధి, సంక్షేమాలపై ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబించేలా నిలిచాయి.

## కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు కరుణాలయం (లూథరన్ చర్చి) ప్రతిష్టా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన చర్చిని ప్రారంభించడంతో పాటు, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చర్చి ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. కానీ, ఆ పరీక్షలను జయించే శక్తిని కూడా ఆయనే మనకు ప్రసాదిస్తాడు. ఎవరూ ఊహించని విధంగా ఈ మందిరాన్ని పునర్నిర్మించుకోవడం గొప్ప విషయం. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవడం, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత" అని ఉద్బోధించారు. ఏడాదిలోపే చర్చి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న సంకల్పం నెరవేరిందని, పట్టుదలతో పనిచేసిన పునర్నిర్మాణ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. చేయి చేయి కలిపితే ఏదైనా సాధించవచ్చనడానికి ఈ నిర్మాణమే ఒక ఉదాహరణ అని కొనియాడారు. ఈ మందిర నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం దేవుడు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

ఈ రోజుల్లో చిన్న చిన్న విషయాలకే యువత, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది చాలా బాధాకరం. దేవుడు పెట్టే పరీక్షలను సంకల్ప బలంతో జయించాలి" అని ఆయన హితవు పలికారు. తన రాజకీయ జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "2019లో మంగళగిరిలో పోటీ చేసి ఓటమి పాలయ్యాను. అయినా నేను భయపడలేదు. మరింత కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. ఓటమిని ఒక పరీక్షగా స్వీకరించి ముందుకు సాగాను" అని గుర్తుచేశారు. కులాలు, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ కష్టాలను ఎదుర్కొందామని, దేవుడి ఆశీస్సులతో మంగళగిరిని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.యస్ జోసఫ్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జే బాబూరావు, రెవరెండ్ డాక్టర్ కొడాలి విజయ్, రెవరెండ్ జే.ఏసురత్నం, సంఘ పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి అందరితో కలిసి ఫోటోలు దిగారు.

## బీసీ కార్డు వాడినంత మాత్రాన అమాయకుడైపోతాడా?

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన కల్తీ మద్యం కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనపై ప్రస్తుత మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత... తాను తప్పు చేయలేదని, ఏ ప్రమాణానికైనా సిద్ధమని జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలపై సుభాష్ స్పందిస్తూ... "కేసులో అడ్డంగా దొరికిపోయి... దొంగ ప్రమాణాలు చేస్తే ఎలా?" అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జోగి రమేశ్ మంత్రిగా ఉండి, వీధి రౌడీలా వ్యవహరించారని మండిపడ్డారు. బెయిల్‌పై విడుదలైన తర్వాత ఏ ప్రమాణానికైనా సిద్ధమని చెప్పడంపై వాసంశెట్టి సుభాష్ ఫైర్ అయ్యారు. "కల్తీ మద్యంతో పాటు అగ్రిగోల్డ్ కేసులో కూడా సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. బీసీ కార్డు వాడినంత మాత్రాన జోగి రమేశ్ అమాయకుడైపోతాడా అని నిలదీశారు. వైసీపీ చేసిన పాపాలకు దేవుడు వారిని 11 సీట్లకే పరిమితం చేశాడని సుభాష్ విమర్శించారు. జోగి రమేశ్ 83 రోజుల పాటు జైలులో ఉన్నారని, 8+3=11 అవుతుందని ఎద్దేవా చేశారు.

## చిన్నారి ప్రాణాలు తీసిన చైనా మాంజా

చైనా మాంజా కారణంగా మరో విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో ఐదేళ్ల బాలిక మాంజా కారణంగా ప్రాణాలు కోల్పోయింది. మేడ్చల్ జిల్లా ఖాజీపల్లి నుంచి తండ్రితో పాటు ఇద్దరు కుమార్తెలు ద్విచక్ర వాహనంపై కూకట్‌పల్లికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వివేకానందనగర్ హైవే వద్ద చైనా మాంజా బాలిక నిష్విక మెడకు చుట్టుకుంది. దాంతో ఆమె కిందపడిపోయింది. తీవ్ర గాయం కావడంతో బాలిక అక్కడకక్కడే మృతి చెందింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.చైనా మాంజా సాధారణ నూలు దారం కాదు. ఇది నైలాన్ లేదా సింథటిక్ పదార్థంతో తయారవుతుంది. దానిపై గాజు ముక్కల పొడిని పూస్తారు. ఈ దారం పక్షుల రెక్కలను, మనుషుల నరాలను కోసేంత ప్రమాదకరంగా ఉంటుంది. ఇది తెగిపోయి ఎక్కడైనా చిక్కుకుంటే ప్రాణాంతకంగా మారుతుంది. తెలంగాణ ప్రభుత్వం చైనా మాంజా అమ్మకాలపై నిషేధం విధించినప్పటికీ, కొందరు రహస్యంగా విక్రయిస్తున్నారు.

## భారత్‌తో మాది చారిత్రక బంధం

భారత్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రభుత్వానికి, ప్రజలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా అమెరికా, భారత్‌ల మధ్య చారిత్రాత్మక బంధం ఉందని ఆయన కొనియాడారు. సోమవారం ట్రంప్ సందేశాన్ని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో పంచుకుంది. "మీ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమెరికా ప్రజల తరఫున భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు" అని ట్రంప్ తన సందేశంలో పేర్కొన్నారు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఏడాదిలో ఉమ్మడి లక్ష్యాల సాధనకు కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు ఆయన ఆకాంక్షించారు. "రక్షణ, ఇంధనం, కీలక ఖనిజాలు, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగాల్లో మన మధ్య బలమైన సహకారం ఉంది. క్వాడ్ వేదికగా బహుళస్థాయి భాగస్వామ్యంతో ఇరు దేశాలకు, ఇండో–పసిఫిక్ ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతోంది" అని రూబియో తన ప్రకటనలో వివరించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, దేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజుకు గుర్తుగా ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య సంప్రదాయాలను చాటుతూ దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ పరేడ్, దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తారు.

## భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..తగ్గనున్న కార్ల ధరలు!

విజయవంతమైన భారత్... ప్రపంచాన్ని మరింత స్థిరంగా, సుసంపన్నంగా, సురక్షితంగా మారుస్తుందని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ అన్నారు. భారత్ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె, భారత్‌తో చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం ఖరారు కానున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన ఆమె, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో కలిసి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.రేపు ప్రధాని మోదీతో జరగనున్న శిఖరాగ్ర సమావేశంలో భారత్, 27 దేశాల యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్టీూ)పై చర్చలు ముగిసినట్లు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఒప్పందాన్ని "అన్ని ఒప్పందాలకూ తల్లిలాంటిది" (ఎశ్ట్రీవతీ శీట ఖశ్రీశ్రీ ఎముశ్రీం) అని, "చరిత్రాత్మక ఒప్పందం" అని ఉర్సులా గతంలో అభివర్ణించారు. ఈ ఒప్పందం ద్వారా దాదాపు 200 కోట్ల జనాభాతో కూడిన అతిపెద్ద మార్కెట్ ఏర్పడుతుందని, ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు నాలుగో వంతు అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం యూరోపియన్ యూనియన్... భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఇరుపక్షాల మధ్య వస్తు వాణిజ్యం 135 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఈ వాణిజ్య ఒప్పందం కోసం 2007లో చర్చలు ప్రారంభమైనా, 2013లో నిలిచిపోయాయి. 2022లో ఈ చర్చలను తిరిగి ప్రారంభించారు.

ఈ ఒప్పందంలో భాగంగా యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలను భారీగా తగ్గించడానికి భారత్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 110శాతం వరకు ఉన్న పన్నును తొలుత 40 శాతానికి, ఆ తర్వాత దశలవారీగా 10 శాతానికి తగ్గించనున్నట్లు సమాచారం. ఇది వోక్స్‌వ్యాగన్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి లగ్జరీ కార్ల కంపెనీలకు భారత మార్కెట్‌లో ప్రవేశాన్ని మరింత సులభతరం చేస్తుంది. దీంతో భవిష్యత్తులో యూరప్ కార్ల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

# ఏలేశ్వరంలో ఘనంగాగణతంత్ర దినోత్సవవేడుకలు.






**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 26:** ఏలేశ్వరంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయం, మండల తాసిల్దార్ కార్యాలయం, మండల ఎంపీడీవో కార్యాలయం, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలలో, మండల పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో, వివిధ పార్టీల నేతల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహింపబడ్డాయి.

స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రధాన వైద్యులు ఆర్.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించ బడిన ప్రభుత్వ ఆసుపత్రిలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలాపించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మనకు 1945 ఆగస్టు 15 స్వతంత్రం వచ్చిందని, భారత లిఖిత రాజ్యాంగాన్ని జనవరి 26 తేదీన ఆమోదించడంతో సర్వసత్తాక స్వేచ్ఛ స్వతంత్రం భారతదేశానికి వచ్చిందన్నారు.స్వతంత్ర సమరయోధులు ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు.ఆసుపత్రిలో ఉన్న సమస్యలను అధిగమించి రోగులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ సహకారంతో స్థానిక నాయకులు సూచనలతో ఆసుపత్రిని మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ వేడుకలలో గైనిక్ వైద్యులు సుప్రియ, దంత వైద్యులు రాధాకుమారి, హెడ్ నర్స్ పరిమళ, ల్యాబ్ టెక్నీషియన్ జె త్రిమూర్తులు, సానిటరీ సూపర్వైజర్ బి చక్రవర్తి,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు,బుగత శ్రీను,రాతిక్రింది సతీష్ ,వాగు బద్రిష్, గొల్లపూడి త్రిమూర్తులు,రాడ్ల బుజ్జిబాబు ,దేవకి హరికృష్ణ,ముమ్మిడిశెట్టి మణికంఠచక్రవతి.గోడతారాజు తదితరులు పాల్గొన్నారు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగర పంచాయతీ 1వ వార్డు నందు పేకల జాను,బత్తిన శీను ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం టౌన్ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండానుఎగురవేశారు.ఈ వేడుకలో మాజీ కౌన్సిలర్ గొడుగు నాగేంద్ర , రాచర్ల రమేష్,ఈపు రాము,గొంతి రెడ్డి సతీష్,పట్టా సుబ్బా రావు,కల్దారి శ్రీను,బత్తిన రవి,వైయస్సార్సీపి మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో సి. రాయవరం గ్రామంలో పంచాయతీ కార్యాలయం, హై స్కూల్ వద్ద గాంధీ మహాత్మునికి చిత్రపటానికి బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి గణతంత్ర వేడుకలను ప్రారంభించారు. త్రివర్ణ పతాకాన్ని ఎగరవేగా గ్రామస్తులు, పిల్లలు త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేశారు. స్కూల్ పిల్లలు వందేమాతరం గీతాలాపన చేసారు . గణతంత్ర దినోత్సవం విశిష్టత కోసం గ్రామ కార్యదర్శి పెద్దలు నాయకులు. తమ తమ అభిప్రాయాలను. పంచుకున్నారు. స్కూల్ పిల్లలకు బిస్కెట్లు చాక్లెట్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొట్టా సురేష్ , స్కూల్ చైర్మన్ మొల్లి కృష్ణ , కూటమి నాయకులు పలివెల వెంకటేశ్వరరావు, పలివెల శ్రీనివాస్, పలివెల వెంకటేష్,ఈ పి. పెదరాజు బాబు, దూలం శ్రీ రాంబాబు, గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్ పవర్

కాకినాడ

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

## అగ్ని ప్రమాదం లో సర్వం కోల్పోయిన బాధితులకు సాయం



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 26:** ఈనెల 24తేదీన కె పెదపూడి గ్రామానికి చెందిన పాణింగపల్లి గోపాలచార్యులు ఇల్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమయి అపార ఆస్తి నష్టం జరిగినది. విషయం తెలుసుకున్న అంబాజీపేట కోనసీమ బ్రాహ్మణ స్ఫూర్తి ఫౌండేషన్ తరపున అక్కిరాజు రాంబాబు బాధిత కుటుంబానికి రూ. 25 వేల రూపాయలు విలువగల గృహోపకరణ వస్తువులు చేసారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకెళ్ళ నారాయణమూర్తి రూ.5వేలు రూపాయలు, అంబాజీపేట బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కొల్లూరు దివాకర్ రూ. 2వేలు ఆర్థిక సహాయాన్ని తమవంతు శయంగా అందచేసారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు పుట్టినరోజు వేడుకలు.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 26**: జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు పుట్టినరోజు వేడుకలునాగబాబు యూత్ సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి నాగబాబుకు తినిపించారు.

ఈ కార్యక్రమంలో నాగబాబు యూత్ సభ్యులు శరకణం పెద్దకాపు, ఆడారి శివనాగు, మద్దాల శ్రీను, సరిసే అప్పలస్వామి, చదరం సతీష్, పీలా రమణ,వైస్ఎంపీపీ బొడ్డేటి గణపతి,మళ్ళ నాగు, పాములు వీరబాబు, యల్లపు నానాజీ,, ఆళ్ల శివ, పెంటకోట లోవ, బొడ్డు బుజ్జి , రాపేటి నానాజీ, నాగబాబు మిత్రులు శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు. ఏఎన్ఎల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన నాగబాబు పుట్టినరోజు వేడుకల్లో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు,శరకణం సంతోష్, మళ్ల నాగు, పెంటకోట సాయి, ఏఎన్ఎల్ జగన్ తదితరులు పాల్గొన్నారు. ఏఎన్ఎల్ పాఠశాలలో మధులతాజగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో నాగబాబు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## కిర్లంపూడి ఎంఈఓ టి జోసెఫ్ కు ఉత్తమ సేవా పురస్కారం.



**కిర్లంపూడి,పెన్ పవర్,జనవరి 26 :** కిర్లంపూడి మండల విద్యాశాఖ అధికారి, టి జోసెఫ్ కు 77 గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ సేవా పురస్కారం లభించింది. విద్యా శాఖలో ఉత్తమ సేవలు అందించిన జోసెఫ్ కు రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కేంద్రమైన కాకినాడ ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన పేరేడ్ గ్రౌండ్లో ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఎంఈఒ,టి జోసెఫ్ కు, ఎంపీపీ తోట రవి,తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎంపీడీవో బావిశెట్టి హరికృష్ణ, ఎంఈఓ 2 మక్కా చిన్నారావు, పలు శాఖల అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## రానున్న ఎన్నికల్లో వైసిపి అధికారమే లక్ష్యంగా పనిచేయాలి.





-వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.

**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 26:** రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పనిచేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు, నియోజకవర్గ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. మండల కేంద్రమైన కిర్లంపూడిలో ఉన్న

మాజీ మంత్రి, రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ నివాసంలో సోమవారం సాయంత్రం ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి అనుబంధ విభాగాల కమిటీల సమావేశం నిర్వహించారు.ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సమావేశానికి నియోజకవర్గం పరిశీలకులు ఒమ్మి రఘురాం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళడమే కాకుండా,పార్టీ బలోపేతానికి కృషి చేసి రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మండల,గ్రామాలలో వివిధ అనుబంధాల విభాగాలలో 10255 మది అనుబంధ విభాగ సభ్యులుగా ఉన్నారన్నారు.పార్టీ అనుబంధ కమిటీల సభ్యులు నియోజకవర్గంలో క్రియాశీలంకగా వ్యవహరించాలని కోరారు.

రానున్న రోజుల్లో వైసీపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, క్రియా శీలంకగా వ్యవహరించే ప్రతీ వైసీపీ కార్యకర్తకు,వై యస్ జగన్ సముచిత స్థానంకల్పిస్తారని ముద్రగడ గిరిబాబు తెలిపారు.ఈ సమావేశంలో వైసిపి నాయకులు వాసిరెడ్డి జమీల్,గొల్లు చినదివాణం శెట్టిబత్తుల కుమార్ రాజా, అడపా సోమేశ్, బదిరెడ్డి గోవిందు, బెహరా దొరబాబు, నరాల శ్రీను,సామంతుల సూర్యకుమార్, రామిశెట్టి నాని, గుడాల వెంకటరత్నం, సుంకర రాంబాబు, బీశెట్టి అప్పలరాజు, రామిశెట్టి దొరబాబు, చింతకాయల సత్యన్నారాయణ,పార్టీ పలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ మోహన్ కుమార్ ప్రశంసా పత్రం





**కాజులూరు, పెన్ పవర్, జనవరి 26:**గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్సై ఎం. మోహన కుమార్ కు ప్రశంసా పత్రం

2026 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గొల్లపాలెం పోలీస్ స్టేషన్?కు చెందిన సబ్ ఇన్ స్పెక్టర్ ఎం. మోహన్ కుమార్ కు కాకినాడ జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. విధుల నిర్వాహణలో అంకితభావం, ప్రజాసేవలో నిబద్ధతకు గుర్తింపుగా ఈ గౌరవం లభించినట్లు ఆయన తెలిపారు.

అలాగే కాకినాడ జిల్లా ఉత్తమ గ్రామ వ్యవసాయ సహాయకుడిగా ఓలేటి దుర్గా ప్రసాద్

కాజులూరు, పెన్ పవర్, జనవరి 26:

కాకినాడ జిల్లాలో ఉత్తమ గ్రామ వ్యవసాయ సహాయకుడు గా టి. మామిడాడ రైతు సేవ కేంద్రానికి చెందిన ఓలేటి దుర్గా ప్రసాద్ ఎంపికయ్యారు. రైతులకు అందిస్తున్న సేవలు, వ్యవసాయ రంగ అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి ఆయనకు ఈ గౌరవం దక్కింది.ఉత్తమ పురస్కారం అందుకున్న నేపథ్యంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ కుమార్,కాజులూరు మండల వ్యవసాయ అధికారి వి.అశోక్, వ్యవసాయ శాఖ వీఏఏలు తదితరులు అభినందించారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## సమాచారశాఖ సిబ్బందికి ప్రశంసా పురస్కారాలు









**కాకినాడ / అమలాపురం పెన్ పవర్, జనవరి 26:**77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకినాడ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయానికి చెందిన ఇద్దరు సిబ్బంది ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన జిల్లా స్థాయి వేడుకల్లో భాగంగా టైపిస్టు కారం భారతి, ఆఫీస్ అసిస్టెంట్ కోరంగి గోపికృష్ణలకు జిల్లా ఇన్?చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ ప్రశంసా పురస్కారాలు అందజేశారు.ఈ సందర్భంగా డీడీ ఆర్వీఎస్ రామచంద్ర రావు,ఏఈఐఈ సి. బాబురావు, డీఎల్పీఆర్వో పి. రవి తదితరులు అభినందించారు.అలాగే అమలాపురంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా సమాచార , ప్రజాసంబంధాల విభాగంలో విధులు నిర్వహిస్తున్న రమేష్ కుమార్?కు జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ ప్రశంసా పత్రం అందజేశారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ప్రచారంలో నిబద్ధతతో సేవలందించినందుకు ఆయన సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా లవకుమార్



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 26:** జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వర్తిస్తున్న జి.లవకుమార్ సోమవారం కాకినాడలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.చలమయ్య చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ లవకుమార్ ను రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎన్.పూజ, డాక్టర్ ఎం.మురళి, సిబ్బంది అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.

## నాటి స్వాతంత్ర్య వీరుల బాటలో పయనించి దేశసేవలో పునరంకితమవుదాం: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**కొత్తపేట, పెన్ పవర్, జనవరి26;**ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, విశాలమైన రాజ్యాంగంతో, చెక్కుచెదరని విలువలతో నిలిచిన భారతదేశం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన మహోన్నత రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రక దినమే జనవరి 26 అని ఆయన పేర్కొన్నారు.
సోమవారం వాడపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. దేశభక్తి, త్యాగస్ఫూర్తిని ప్రతిబింబించేలా విద్యార్థులు స్వాతంత్ర సమరయోధులు, మహనీయుల వేషధారణలో ప్రదర్శించిన కార్యక్రమాలు అత్యంత అభినందనీయమని కొనియాడారు.
స్వాతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను హృదయపూర్వకంగా స్మరించుకుని, వారి అడుగుజాడల్లో రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. గాంధీజీ, నెహ్రూజీ, సుభాష్ చంద్రబోస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు వంటి మహానుభావుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని, వారి బాటలో నడవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వమే మన దేశ ఆత్మ అని, భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ఘనత అని పేర్కొన్నారు. వివిధ మతాలు, జాతులు, కులాలు, భాషలు ఉన్నా మనమంతా ఒక్కటేనని, భారతమాత ముద్దుబిడ్డలమని గుర్తించుకోవాలని సూచించారు. దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని, నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులుగా దేశ సేవకు పునరంకితం కావాలని ఆకాంక్షించారు.

## జనార్ధనస్వామి రథం అలంకరణకు వస్త్రాలు అందజేత



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 26;**నారద ప్రతిష్టిత నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయ కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా భీష్మ ఏకాదశి మహా పర్వదినం రోజు జరగనున్న రథోత్సవానికి రథం అలంకరణ నిమిత్తం అవసరమైన వస్త్రాన్ని మండల కేంద్రంలోని విజయలక్ష్మి క్లాత్ షాప్ , చింత నాగ సత్యనారాయణ మూర్తి కుమారుడు మెహరీశ్వర్ సోమవారం ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులకు అందజేశారు. రూ.15వేల విలువైన వస్త్రాన్ని రథం అలంకరణ కోసం కానుకగా ఇచ్చిన దాతలను ఆలయ చైర్మన్?, అధికారులు అభినందించారు

# ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి. 26**
ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో నేడు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కళాశాల చైర్మన్ డాపరుచూరి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులచే "వందేమాతరం" గీతాలాపనతో ఈ కార్యక్రమం ప్రారంభమయింది.
తదుపరి జరిగిన కార్యక్రమంలో ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.సి.సి. మరియు ఎన్.ఎస్.ఎస్. విభాగాల వారు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణ డా జె.డి. నాయుడు మరియు శ్రీ కె. వి. గణేష్ల ఆధ్వర్యంలో శీ.
ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాపరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల సిబ్బందికి, విద్యార్థినీ, విద్యార్థులకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేస్తూ, గణతంత్ర దినోత్సవం యొక్క అర్థాన్ని విద్యార్థులకు వివరిస్తూ, గణతంత్ర దినోత్సవం ద్వారా మనకు లభించిన హక్కులు, బాధ్యతలకు గుర్తెరిగి యువత మన రాజ్యాంగాన్ని అనుసరించాలని తెలిపారు. భారతదేశం భిన్నత్వంతో కూడి ఏకత్వం కలిగిన దేశమని, మన దేశ సమగ్రతకు అందరూ ఐక్యతతో వ్యవహరించాలని సూచించారు.
కళాశాల తరుపున ఢిల్లీ ఎర్రకోటలో కవాతు కు ఎన్నికైన కుమారి పి. నాగశ్రీ, 3 వ సంవత్సరం డేటా సైన్స్, శ్రీ వి.వి.ఎన్.కె. ఎస్. ఆర్. సంజీవ్, 4 వ సంవత్సరం ఇ.ఇ.ఇ. మరియు అమరవతి లో జరుగుతున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సి. హెచ్. సాయిరమ్య 2 వ సంవత్సరం డేటా సైన్స్ విధ్యార్థులను ఈసందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. తదనంతరం కళాశాల అకడమిక్స్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు.
ఈ కార్యక్రమంలో డైరక్టర్ మేనేజ్మెంట్ శ్రీ ఎం.వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎమ్. సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డా౹౹ కె. సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా జి.నరేష్, డీన్-కెరీర్ డెవలప్మెంట్ సెల్ డా ఎం.రాధికామణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా వై. జయబాబు, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఈ.వో. వెంకట రమణ మూర్తి





**కొత్తపేట, పెన్ పవర్, జనవరి26;**అమలాపురంలోని శ్రీ జి.ఎం.సి. బాలయోగి స్టేడియంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శ్రీ పళ్ళాలమ్మ అమ్మవారి దేవస్థానం,గ్రూపు దేవస్థానముల కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకట రమణ మూర్తికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్ డా. రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ధర్మదాయ దేవదాయ శాఖ దేవస్థానాల పరిపాలన, సేవా కార్యక్రమాలు, భక్తుల సౌకర్యాల అభివృద్ధిలో ఆయన అందించిన విశేష సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, ఆసాదులు, వేదపండితులు ,సిబ్బంది ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## కలెక్టర్ చేతులు మీద అవార్డు అందుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 26:**కాట్రేనికోన మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చెయ్యేరు క్షేత్ర సహాయకుడు(ఎఫ్. ఏ) గా పనిచేస్తున్న గుత్తుల శ్రీరామ్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందు కున్నారు.ప్రజలకు ఉత్తమ సేవలు అందించి నందుకు అయన ఈ అవార్డు అందుకున్నారు.ఉత్తమ సేవా అవార్డు అందుకున్న శ్రీరామ్ ను ఎంపీడీవో రాజేశ్వరరావు, ఏపీవో చంద్ర మోహన్, సర్పంచ్ చెల్లి సురేష్,నడింపల్లి సుబ్బరాజు,ఎంపీటీసీ సభ్యులు,ఉప సర్పంచ్ వార్డుమెంబర్లు,పలువురు నాయకులు సహచర ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ శ్రామికులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా సాయికిషోర్



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 26;**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా డి.సాయికిషోర్ ఎంపికయ్యారు. 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం సాయికిషోర్ ను ఎంపిక చేసింది. ఆలమూరు మండలంలోని పెదపళ్ల ప్రాథమిక వైద్యాధికారిగా పనిచేస్తున్న సాయికిషోర్ అమలాపురంలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జిల్లా ఉత్తమ వైద్యాధికారి గా అవార్డు అందుకున్న డాక్టర్ సాయి కిషోర్ ను మండలంలోని పలువురు అభినందించారు.

# ప్రత్యక్ష దైవం సూర్యభగవానుడే

- శైవాగమ పండితులు కాళ్ళకూరి సూరిపండు
- వైభవంగా రథసప్తమి పూజలు

**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 26:**మాఘమాసం మొదటి ఆదివారం రథసప్తమి మహా పర్వదినం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా బొమ్మూరు లో మెట్టమీద శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రంలో భక్తులు వెలగల అప్పారెడ్డి దంపతుల యాజమాన్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు కి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక సత్కార పండితుడు, ప్రతిష్టాచార్య సూర్యోపాసకులు అయిన బ్రహ్మశ్రీ కాళ్ళకూరి సూరిపండు శివాచార్య, వారి సహచర బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు.సూర్య మందిరంలో స్వామివారిని వేలాదిమంది దర్శించారు.శ్రీ సత్యసాయి సేవా సమితి, పోలీస్ శాఖ వారు, ఆరోగ్య కేంద్రంవారు భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ శైవాగమ పండితులు, ఆలమూరు శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కాళ్ళకూరి సూరిపండు మాట్లాడుతూ మనకు అనునిత్యం కనిపించే ప్రత్యక్ష నారాయణుడు సూర్య భగవానుడే అని ఆయన ఆరాధన వల్ల ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. మరో భక్తులు గంటా సురేష్, మిత్రబృందం ఆధ్వర్యంలో సుమారు 13వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- ప్రో ఛాన్సలర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి ,26:**ప్రతి విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో విద్య అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ సతీష్ రెడ్డి అన్నారు.
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణం లో 77 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. ఎం.బి.శ్రీనివాస్,ప్రో. వైస్ ఛాన్సలర్స్ డా. ఏ.రమేష్,డా. ఎస్.రమాశ్రీ, డా. రవి తంగజన్ పాల్గొని ప్రసంగించారు. వందేమాతరం తో ప్రారంభమైన కార్యక్రమం జెండా వందనం అనంతరం క్యాంపస్ సెక్యూరిటీ సిబ్బంది మార్చ్ పాస్ట్ నిర్వహించారు. ఎందరో త్యాగధనుల త్యాగాల ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవం అని వారి ఆశయ సాధనకు మన దేశాన్ని ప్రపంచ పటంలో అత్యున్నత స్థానంలో నిలపడమే సరైన నివాళి అని విద్యార్థులు,వక్తల ప్రసంగాలు సాగాయి. ముఖ్య అతిథి డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి మాట్లాడుతూ డెబ్బై ఆరేళ్లు . . దాదాపు ఒక జీవితం!!. భారత రాజ్యాంగం ఒక జీవితాన్ని చూసింది.అయినా మన తండ్రులు జీవిత కాలం మన జీవితాలు గడిచిపోతున్నాయి.. భావితరాలు కూడా నడుస్తున్నాయి.. అయినప్పటికీ మన దేశం అభివృద్ధి చెందుతున్న దేశం అనే మాట్లాడుకుంటున్నాం.. తప్ప అభివృద్ధి చెందిన అని మాత్రం చెప్పలేకపోతున్న,..రాబోయే కాలంలో అయినా మీ అందరి కృషితో అభివృద్ధి చెందిన భారతదేశం అని గర్వముగా చెప్పుకునేలా చేసే బాధ్యత మీ విద్యార్థుల చేతులలో ఉంది అన్నారు.. మన భారతీయులందరూ సగర్వముగా తలయెత్తుకు జీవించేలా మనకు పరిపూర్ణమైన స్వేచ్ఛా,స్వాతంత్రం అందించిన మన దేశనాయకులను ఈ సందర్భంగా స్మరించుకుంటూ క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశ పురోభివృద్ధికి పాటుపడాలని సోషల్ మీడియా కు బానిస కాకుండా ఉండాలని ప్రో.ఛాన్సలర్ డా.సతీష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.వి.ఎస్ కుమార్, ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్లు, హాస్టల్ వార్డెన్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధాన కార్యక్రమం జరిగింది, విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. అనంతరం మిఠాయిలు పంచి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.

## జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఆలమూరు వెటర్నరీ ఏడీఏ డా. ఎల్.అనిత



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 26;**గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం అందించే ఉత్తమ సేవా పురస్కారాన్ని ఆలమూరు వెటర్నరీ ఏ డి ఏ డాక్టర్ ఎల్ అనిత అందుకున్నారు. సోమవారం అమలాపురంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, వెటర్నరీ అధికారుల చేతుల మీదుగా ఆమె పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న డాక్టర్ ఎల్ అనితను మండలానికి చెందిన పలువురు అభినందించారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 26:** భారత రాజ్యాంగం దేశానికి సార్వభౌమత్వం, సమాన త్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను ప్రసాదిం చిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు. సోమవారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి గర్వకారణమైన 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోనసీమ జిల్లా ప్రజలందరికీ నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలి పారు 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని స్వీకరించడం ద్వారా ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. ఈ గొప్ప రాజ్యాంగానికి శిల్పిగా నిలిచిన భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్మరించు కుంటూ, సమాన త్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలను మన జీవితాల్లో ఆచరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు కోనసీమ జిల్లా అభివృద్ధి పథంలో నిరంతరం ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో జిల్లా యంత్రాంగం అంకితభావంతో పనిచేస్తోంద న్నారు. విద్య, వైద్యం, వ్యవసా యం, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభి వృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, అలాగే ప్రజలందరికీ అభినం దనలు తెలిపారు మన మంతా కలిసి కట్టుగా పనిచేస్తే కోనసీమ జిల్లాను అన్ని రంగాల్లో ఆదర్శ జిల్లాగా నిలిపే శక్తి మనకుందన్నారు. గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాదని, మన హక్కులు, బాధ్యత లు గుర్తు చేసే పవిత్ర దినం అన్నారు. దేశ సమగ్రత, సామాజిక ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు సాగుదామన్నా రు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టి వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవించ గలుగు తున్నా మన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ తన కర్తవ్యా లను నిబద్ధతతో నిర్వర్తించి నప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందన్నారు

మన జిల్లా మరింత అభి వృద్ధి పథంలో సాగా లని అభిలాషిస్తు న్నానన్నారు. న్యాయం, స్వేచ్ఛ, సమా నత్వం వంటి విలువ లు దేశ ప్రగతికి మూలాలన్నారు. ఈ దినం ప్రతి పౌరుడిలో దేశభక్తిని, ఐక్యతను రేకెత్తిస్తుందన్నా రు అధికారులు సమన్వయం తో ప్రోటోకాల్ పాటించి, జెండా వందనం, చేసి ముఖ్య అతిధులు జిల్లా ఎన్. సీ సీ విద్యార్థులు రిజర్వ్ పోలీసుల కవాతు గౌరవ వందనం స్వీకరించి పెరేడ్?లు విజయవంతం గా నిర్వహించారు. 77వ గణతంత్ర దినోత్సవం వందేమాతరం ఇతివృత్తం తో రాజ్యాంగ విలువలను రక్షించుకుని, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని దేశభక్తినీ చాటారన్నారు ఈ వేడుకలు జిల్లా ప్రగతిని ప్రస్ఫుటంగా శకటాలు ద్వారా ప్రతిబింబించేవిగా అధికారుల సమన్వయం తో నిర్వహించడం అభినందనీయ మన్నారు. ఈ శకటాల ప్రదర్శనలో వ్యవసాయ ఉద్యాన శాఖలకు ప్రథమ బహుమతి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కు ద్వితీయ బహుమతి, స్థానిక పురపాలక సంఘ అన్నా క్యాంటీన్ కు తృతీయ బహుమతి లభించాయన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలలో ఏడు పాఠశాల పాల్గొనగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు ప్రథమ, స్థానిక ఆదిత్య స్కూలుకు ద్వితీయ పి గన్నవరం జిల్లా పరిషత్ హైస్కూల్ కు తృతీయ బహు మతులు లభించాయన్నా రు మిగిలిన 4 పాఠశాలకు ప్రత్యేక అవార్డులను అందించారు. వివిధ ప్రభుత్వ శాఖల నందు విధి నిర్వహణ లో విశిష్ట సేవలు అందిం చిన 441 మంది ఉద్యోగు లకు ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, డిఆర్ఓ కే. మాధవి, ఆర్డీవోలు పీ శ్రీకర్ దేవరకొండ అఖిల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అంకితాభవంతో పనిచేసిన వారికి ఉత్తమ సేవా పురస్కారాలు



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 26:** ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు లభిస్తుందని పలువురు పేర్కొన్నారు.
అమలాపురం, జిఎంసి స్టేడియంలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని మండలంలోని పలువురు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ చేతుల మీదుగా అందచేసారు. పి గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. భీమరాజు, ఉపాధి హామీ ఏపిఓ అడపా కృష్ణ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తైక్వాండో కోచ్ పితాని త్రిమూర్తులు ఉత్తమ సేవా పురస్కారానలు అందుకున్నారు. వీరిని పలువురు అభినందనలు తెలిపారు.

## విద్యా బాల మందిర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**కొత్తపేట, పెన్ పవర్, జనవరి26;** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలంలోని కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాత్యాయనీ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.
ఆమె మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ రచించిన లిఖిత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజునే గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రాష్ట్రాల సంప్రదాయ వస్త్రాలతో ఆకట్టుకున్నారు. అంబేద్కర్, డాక్టర్, ఉపాధ్యాయురాలు, రైతు, శాస్త్రవేత్త, సైనికుడు, ఇన్స్పెక్టర్ వంటి పాత్రలను ప్రతిబింబిస్తూ ప్రదర్శనలు చేశారు. భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
దేశభక్తి గీతాలు, నృత్యాలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామోజు అనురాధ, ప్రధానోపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవం





**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 26:** జగ్గంపేటలో సోమవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. జగ్గంపేట సర్కిల్ పోలీస్ స్టేషన్లో సీఐ వైఆర్ కె శ్రీనివాస్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ టి.రఘునాధరావు జాతీయ జెండా ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఏపీవో రమణకుమార్, ఎంఈవోలు ఆర్.స్వామి, సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి జెండా వందనం గావించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జగ్గంపేట స్వామివివేకానంద విద్యాసంస్థల్లో కరస్పాండెంట్ ఒమ్మి రఘురాం జాతీయజెండా ఎగురవేశారు. శ్రీ ప్రజ్ఞ పాఠశాలలో చైర్మన్ బండారు నాగబాబు ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో టిడిపి జగ్గంపేట మండల అధ్యక్షులు జీనుమణి బాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. శ్రీ ప్రజ్ఞ విద్యార్థులు జగ్గంపేట వీధుల్లో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, జగ్గంపేట ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరభద్రరావు జెండా వందనం చేశారు. జగ్గంపేట పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి జి.శివ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.

## బీజేపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 26:** జిల్లా బీజేపీ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని అన్నారు. దేశం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగం చేశారని, వారందరినీ స్మరించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరూ గౌరవించాలని అన్నారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అయ్యల భాషా, బీజేపీ నాయకులు ఇళ్ల సత్యనారాయణ, ఆకుమర్తి బేబీ రాణి, చిట్టూరి రాజేశ్వరి, డీవీఎస్ రాజు, బండి శ్రీను, దాకే వెంకటరావు, జంగా రాజేంద్రకుమార్, మోకా ఆదిలక్ష్మి, పోలమూరి వెంకట్, సంసాని రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వమే మన భారత రాజ్యాంగం గొప్పతనం.

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ తోట రవి.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 26 :** భిన్నత్వంలో ఏకత్వమే మనకు భారత రాజ్యాంగం గొప్పతనమని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, కిర్లంపూడి, వీరవరం సొసైటీ అధ్యక్షులు, కుర్ల చినబాబు, తోట గాంధీ, జిల్లా టిడిపి కార్యదర్శి చదరం చంటిబాబు తదితరులు అన్నారు. మండల కేంద్రమైన కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బావి శెట్టి హరికృష్ణ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బావిశెట్టి హరికృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తోట రవి తదితరులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం చెక్కుచెదరని రాజ్యాంగం భారతదేశం గొప్పతనమన్నారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన రోజు జనవరి 26 న గణతంత్ర వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషదాయకమన్నారు. స్వాతంత్ర సమరయోధులను, భారత రాజ్యాంగ నిర్మాతలను ప్రతి ఒక్కరు నిత్యం స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, మక్కా చిన్నారావు, డిప్యూటీ ఎంపీడీఓ, ఎస్. వి.సుబ్బారావు, ఈవో పీఆర్డి సత్యప్రసాద్, జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీలతారాంబాబు, టిడిపి నాయకులు తూము కుమార్, కాళ్ళ వెంకటేష్, ఆళ్ళ నానాజీ, జనసేనపార్టీ నాయకులు గంధం ప్రభాకర్, యల్లపు దొరబాబు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో జె చిరంజీవి, పోలీస్ స్టేషన్ లో జి సతీష్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మెమంటోలు బహుకరణ



**అమలాపురం/ అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 26:** అమలాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 77 వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. విన్నా నరసింహ స్వామి జెండా వందనం చేసారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ రచన, ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కు తోడ్పడిన స్థానిక శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్, ఎలాక్యూషన్, వాలీబాల్ పోటీలలో గెలుపొందిన వారికి మెమంటోలు అందచేసారు.. మెమంటోలను కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన డా. వి. మంజులత బహుకరించారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీమతి కరుణశ్రీ, డా బాలస్వామి, డా ఆశిష్ బాబు, పి. శేఖర్, ఎం.త్రిమూర్తులు, సీనియర్ అసిస్టెంట్ మురళీకృష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శలపాకలో గొల్లపాలెం ఎస్సై పల్లెనిద్ర

**కాజులూరు, పెన్ పవర్, జనవరి 26:** మండల పరిధిలోని శలపాక గ్రామంలో ఆదివారం రాత్రి స్థానిక గొల్లపాలెం ఎస్సై ఎం. మోహన్ కుమార్ పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ముఖాముఖి చర్చిస్తూ పలు అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామం లోని ప్రధాన సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అవి దొంగతనాలను అరికట్టేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజాప్రతినిధులు, గ్రామస్తులకు సూచించారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. గ్రామంలో ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. గ్రామంలో ప్రధానంగా జరుపుకునే పండుగలు, జాతరల గురించి తెలుసుకున్నారు. ఎక్కడైనా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడితే వెంటనే పోలీసులకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలో సంచరిస్తుంటే సంబంధిత అధికారులకు తక్షణమే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజలు శాంతియుతంగా జీవించాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని, ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తితే తగిన భద్రత కల్పిస్తామని ఎస్సై తెలిపారు. గ్రామస్తులతో నేరుగా మాట్లాడటం, పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు ఎప్పటికప్పుడు రీచార్జ్ చేయడం, అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని గ్రామ పెద్దలు, యువత పరిశీలించాలని సూచించారు. సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేస్తే అనేక సమస్యల పరిష్కారానికి దోహదపడతాయని వివరించారు. ఈ పల్లెనిద్ర కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాధవరపు దొరబాబు, పబ్బినీడి సూరిబాబు ,సలాది బాబ్జీ, చక్రం, గరగ సూరిబాబు, గ్రామస్తులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ సేవా అవార్డు అందుకున్న "శ్రీరామ్"



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 26:**కాట్రేనికోన మండల పరిధిలో చెయ్యేరు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు గుత్తుల శ్రీరామ్ ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు,77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు.ప్రజలకు అంకిత భావంతో పనిచేస్తే ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు,ఉత్తమ సేవా అవార్డు అందుకున్న శ్రీరామ్ ను ఎంపీడీవో బి రాజేశ్వరరావు,ఏపీవో బి.చంద్ర మోహన్,సర్పంచ్ చెల్లి సురేష్, సొసైటీ చైర్ పర్సన్ త్సవటపల్లి శ్రీనివాస్,మురమళ్ళ వీరేశ్వర స్వామి ఆలయం పాలక మండలి సభ్యులు,మార్గదర్శి త్సవటపల్లి నాగేంద్ర రావు(నాగు)తెలుగు రైతు అధ్యక్షులు సుధా రాఘవేంద్ర, ఎంపిటిసి గుత్తుల సూర్య మహాలక్ష్మి,విద్యా కమిటి చైర్మన్ పొలిశెట్టి వెంకట రాజు,నాయకులు నడింపల్లి సుబ్బరాజు,కాయల బలరామ్,నంద్యాల చంటి,త్సవటపల్లి నారాయణ స్వామి,ఉచ్చిలి నారాయణ (డాన్) మోర్త శ్రీనివాస్ వర్మ,పెయ్యిల ముత్యాల రావు,గిడ్డి చంటి తదితరులున్నారు.

## నంది అవార్డ్స్ -- ఆల్ ఇన్ వన్ టాలెంట్ అవార్డ్స్ అందుకున్న వి.రవణబాబు



**రావులపాలెం పెన్ పవర్ జనవరి 26:**హైదరాబాద్ లో రుద్ర బెస్ట్ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన నంది అవార్డ్స్ -- ఆల్ ఇన్ వన్ టాలెంట్ అవార్డ్స్ 2026లో వివిధ రంగాల్లో విశిష్ట కృషి చేసిన ప్రముఖులకు అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా, రావులపాలెం గ్రామానికి చెందిన బెడబుడగ జంగం కులస్తులు వీర్నాల రమణబాబు నంది అవార్డుకు ఎంపికై గౌరవించబడ్డారు.గత 20 సంవత్సరాలుగా రమణబాబు జానపద రంగంలో పగటివేషాలు, బుర్రకథలు, సామాజిక నాటికలు, వీధినాటికలు, రంగస్థల ఏకపాత్రాభినయాలు చేయడం ద్వారా స్థానిక, రాష్ట్ర జాతీయంగా ప్రత్యేక గుర్తింపును పొందారు. అంతేకాక, ఆయన ఆల్ ఇండియా రేడియో, టెలివిజన్ మరియు సినిమా రంగాల్లో చేసిన విశిష్ట సేవలు, సాంస్కృతిక రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరొందించారు.ఈ సందర్భంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సత్తిబాబు గౌడ్, జిల్లా అధ్యక్షులు పసుపులేటి మహాలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట సత్యప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు మిద్దె పురుషోత్తం, బుర్ర ఆంజనేయులు తదితరులు ఆయనను అభినందించారు. స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు రమణబాబుకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన కృషిని కీర్తించారు.వీర్నాల రమణబాబు ప్రజలకు, సమాజానికి చేస్తున్న సేవలు, సాంస్కృతిక రంగంలో ఆయన ప్రత్యేకమైన ముద్ర, ప్రతిభకు ఈ అవార్డు మరింత ప్రోత్సాహం నింపుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## రాజా రాజేశ్వరి ఐటిఐ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 26:**స్థానిక రాజా రాజేశ్వరి ఐటిఐ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. అడ్డాల సత్యనారాయణ దేశ ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని,ఆ రోజునుంచే భారత్ ఒక సార్వభౌమ,ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందని తెలిపారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలోని కమిటీ ఈ విస్తృత రాజ్యాంగాన్ని రూపొందించిందని పేర్కొంటూ, అందుకే ఆయనను 'భారత రాజ్యాంగ పితామహుడు'గా పిలుస్తారని చెప్పారు.నేడు భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గర్వంగా నిలబడి ఉందని పేర్కొన్న డా.సత్యనారాయణ,రాజ్యాంగం కల్పించిన హక్కులను అనుభవించడంతో పాటు పౌరుల బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. అప్పుడు మాత్రమే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాల గణేష్, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషనర్ చైర్మన్ జోహార్ ని కలిసిన: ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 26:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్. జవహర్ కొవ్వూరులోని వారి స్వగృహంలో 60వ జన్మదిన శుభాకాంక్షలను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ,ఆత్రేయపురం పూతరేకుల పుష్పగుచ్ఛంతో ఘనంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జవహర్ దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ ఉ ఎం.ఎస్.పి ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్ ముమ్మిడివరపు చిన సుబ్బారావు మాదిగ, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ ఇంచార్జ్ డాన్ సూరి మాదిగ, జిల్లా ఎం.ఎస్.సి అధ్యక్షుడు యార్లగడ్డ సత్తిబాబు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం యాకోబు మాదిగ, కొత్తపేట నియోజకవర్గ ఎం.ఎస్.పి ఇంచార్జ్ కాపా నాగరాజు మాదిగ పాల్గొన్నారు. అలాగే ఆత్రేయపురం మండల సీనియర్ నాయకులు ముప్పిడి రాజు మాదిగ, రాచర్ల అరుణ్ మాదిగ, పోసిపోయిన రాజు మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ యూత్ నాయకులు యార్లగడ్డ సుధాన్షు, దిగుమర్తి ధనుష్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## జగ్గంపేట విష్ణాలయంలో సుదర్శన యాగం



**జగ్గంపేట: పెన్ పవర్, జనవరి 26:** శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ రాజగోపాలస్వామి ఆలయం వద్ద సోమవారం సుదర్శన యాగం నిర్వహించారు. సినీనటుడు రవితేజ పుట్టినరోజు సందర్భంగా ఆయన తల్లి భూపతిరాజు రాజ్యలక్ష్మి, భార్య కళ్యాణిల సమక్షంలో పురోహితుల వేదమంత్రాచరణలతో స్వామివారికి పూజ కార్యక్రమాలు, హోమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు వాసు, రవితేజ బంధువులు గ్రామంలోని భక్తులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**కాకినాడ, పెన్ పవర్, జనవరి 26:**కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్ చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ద్వారా నగరంలో సమగ్ర అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు.నగరంలో చెత్త నిర్వహణ, డ్రెయినేజ్ అభివృద్ధి, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంపై చర్యలు కొనసాగుతున్నాయని, తాగునీరు,పారిశుధ్యం,రహదారులు, వీధిదీపాలు,డిజిటల్ సేవలతో స్వచ్ఛమైన -- సురక్షితమైన కాకినాడ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు.అదనపు కమిషనర్ కేటీ సుధాకర్,ఎస్ఈ వెంకట్రావు, డిప్యూటీ కమిషనర్ కే.శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డా.పృథ్వీచరణ్, టిపిఆర్ఓ శైలజతో పాటు అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## మండలంలో పలువురికి ఉత్తమ సేవ పురస్కారాలు








**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 26:**గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గండేపల్లి మండలంలో పలువురు ఉద్యోగులకు ఉత్తమ సేవ పురస్కారాలు లభించినట్లు తెలియజేశారు. స్థానిక పిహెచ్ సి పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో ఆఫీస్ వారిలో గండేపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రమేష్ కు ఉత్తమ సేవకు పురస్కారం లభించింది. అదే విధంగా గండేపల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న టి. నాగార్జున కి ఉత్తమ పురస్కారం లభించింది ఆయనకు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ చేతుల మీదగా అందించారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ గా విధులు నిర్వహి స్తున్న వీరాస్వామికి ఉత్తమ పురస్కారం లభించినట్లు తెలిపారు. వీరికి జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ చేతుల మీదగా అవార్డు పరిష్కారం అందుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్స్ జాస్మిన్ కు ఉత్తమ పురస్కారం లభించగా ఈమెకు కాకినాడ డి ఎండి ఎం హెచ్ ఓ చలమయ్య చేతులు మీదగా అవార్డు పురస్కారం అందుకున్నారు. వీరిని ఆయా కార్యాలయాల తోటి ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు.

## ఆకట్టుకున్న"విద్యార్థులు" వేషధారణలు



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 26:**పెనుమల్లె లక్ష్మీవాడ గుత్తుల రామమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు శిరిగిబత్తిన రాజేశ్వరి అధ్యక్షతన ఘనంగా జరిగాయి.భారత దేశానికి స్వాతంత్రఫలాలు సిద్ధించడానికి, దేశ నాయకుల చేసిన త్యాగలాను ప్రతి ఒక్కరు గుర్తు తెచ్చుకోవాలని జాతీయ జెండాను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎగురు వేశారు.స్వతంత్ర సమరయోధులను గుర్తుతెస్తూ విద్యార్థుల వేషధారణ అబ్బురపరిచారు.ఉపాధ్యాయులు విద్యార్థులతో భారతదేశం గర్వించ దగ్గ నాయకులను అందరూ గుర్తు చేసుకోవాలనే లక్ష్యంతో ప్రత్యేక వస్త్రాలంకరణతో దేశభక్తి ఆవిష్కృతమైంది.భారతదేశ స్వాతంత్రం ముందు,స్వాతంత్రం తర్వాత అనేక మార్పులు చెందిందని,ఎంతోమంది త్యాగమూర్తులు ఫలమే గణతంత్రమనీ ప్రధానోపాధ్యాయులు అన్నారు.

అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా తరగతి గధులను అందంగా అలకరించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు నాయకులు చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పెనుమల్లె సర్పంచ్ వంకా ఏడుకొండలు,బంటుమిల్లి సర్పంచ్ గుత్తుల సత్యనారాయణ,ఉప్పూడి సొసైటీ అధ్యక్షులు వంగా వాసు,హైస్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ వంగా సత్తిరాజు,గుత్తుల రవీంధ్రనాథ్,ఉపాధ్యాయలు గంగరాజు,చంద్రశేఖర్,ఉషారాణి, రుద్రతేజ,ఎస్ యం సి సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 26:**కాకినాడలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.యువత దేశభక్తితో మెలగాలని,స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు దేశ అభివృద్ధికి యువత కృషి అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన అధ్యాపకేతర సిబ్బంది,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు పురస్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో మెగా రక్తదాన శిబిరం



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 26:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో బుధవారం మెగా రక్తదాన శిభిరం నిర్వహించబ దుతుందని ప్రో చాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేరు. . ప్రతీ సంవత్సరం తన తల్లి ఆదిత్య వ్యవస్థాపక సభ్యులు ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి శ్రీమతి నల్లమిల్లి లక్ష్మీరాజ్యం గారి జన్మదినం(ఆదిత్య వ్యవస్థాపక దినోత్సవం-ఫౌండర్స్ డే ) సందర్బంగా ఆదిత్య సిబ్బంది మరియు విద్యార్థుల సౌజన్యంతో నిర్వహించబడే ఈ మెగా రక్త దాన శిభిరం ఉదయం 9-30 ని.లకు ఆదిత్య విద్యాసంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి గారు లక్ష్మీరాజ్యంగారు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.గత 21 సంవత్సరాలుగా 2005సంవత్సరం నుండి ఆదిత్య సూరంపాలెం క్యాంపస్ నందు ప్రతీ సంవత్సరం జనవరి మరియు ఆగష్టు నెలలలో ఈ మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి జిల్లాలో గల ప్రభుత్వ మరియు ప్రముఖ స్వంచంద సంస్థలు బ్లడ్ బ్యాంక్ లు కాకినాడ, రాజమండ్రి,రంపచోడవరం నుండి వస్తారని, ప్రతీ సందర్భంలో ఒక్కొక్క పర్యాయం 1500 యూనిట్లకు తక్కువ కాకుండా ఇవ్వడం జరుగు తుందని, అత్యధిక యూనిట్ల రక్తదానం అందించిన సందర్బంగా రాష్ట్రస్థాయి అవార్డు సైతం ఆదిత్య కైవసం చేసుకున్నదని సతీష్ రెడ్డి తెలిపారు. ఈ మెగా రక్త దానశిబిరం లో 2000యూనిట్లకు తక్కువ కాకుండా ఇవ్వాలని అందుకు విద్యార్థులు సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ ప్రో చాన్సలర్ డా.ఎం.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# ఏలేశ్వరం మండలంలో ......

# వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి ఉత్తమ సేవ ప్రతిభా పురస్కారాలు.






**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 26:** కాకినాడలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా ఉన్నతాధికారులు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఉత్తమ సేవలందించిన అధికారులకు, సిబ్బందికి ప్రతిభా పురస్కార్ అవార్డులు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏలేశ్వరం మండలంలో పలువురు అధికారులకు సిబ్బందికి ఉత్తమ సేవ ప్రతిభా పురస్కారాలు అవార్డులు దక్కాయి.

ఉద్యోగ విధి నిర్వహణలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఎలక్ట్రికల్ ఏఈ గా ఎంపిక కాబడిన ఏలేశ్వరం మండల ఎలక్ట్రికల్ ఏఈ జి. సూర్యనారాయణ జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ చేతుల మీదుగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సమక్షంలో ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే మండల ఉద్యానవన శాఖ అధికారిణి కె.దివ్యశ్రీ ఉత్తమ మండల ఉద్యాన వనశాఖ అధికారిణిగా, తూర్పు లక్ష్మీపురం గ్రామాభివృద్ధి అధికారి రాగతి వీరబాబు, ఏలేరు రిజర్వాయర్ డి ఈ ఈ శ్రీకాంత్, ట్రేడ్స్ మేన్ మీసాల వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ బి. బాలాజీ, వైర్ మేన్ డి. డేవిడ్ రాజు లు ఉత్తమ సేవా పురస్కారాలు, ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ ఉత్తమ సేవా పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందుకున్న తమకు ఉద్యోగం పట్ల మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.






## ఆంధ్ర -- స్వచ్ఛ దివస్ పథకం కింద పేరవరం




**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 26:**పేరవరం గ్రామ స్వర్ణ గ్రామ సచివాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర -- స్వచ్ఛ దివస్ పథకం కింద పేరవరం గ్రామానికి కేటాయించిన శానిటరీ ఆటోను కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు ప్రారంభించారు. గ్రామంలో చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ఈ శానిటరీ ఆటో ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తులు తెలిపారు.

ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధి పట్ల ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చూపుతున్న నిబద్ధత అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. పరిశుభ్రమైన గ్రామంగా పేరవరం అభివృద్ధి చెందేందుకు ఈ చర్యలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గంటి నాగేశ్వరావు, ముళ్లపూడి భాస్కర్ రావు, శ్రీహరి, చిటికెన సత్యనారాయణల తో పాటు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ అక్కు నాయుడు.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 26;**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వం అందించిన ఉత్తమ సేవ పురస్కార అవార్డును స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ బి అక్కు నాయుడు అందుకున్నారు. సోమవారం అమలాపురంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాలకు స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గా సేవలందిస్తూ లా అండ్ ఆర్డర్ ను గౌరవిస్తూ, పోలీసుల ద్వారా నేరాలను నియంత్రిస్తూ ప్రశాంతతను నెలకొల్పుతూ ఖచ్చితమైన ముందస్తు సమాచారం సేకరించడంలో అలసత్వం లేకుండా అహర్నిశలు కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ మేరకు అక్కు నాయుడును రెండు మండలాలకు చెందిన పలువురు అభినందించారు.

## కలెక్టరేట్?లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**కాకినాడ పెన్ పవర్, జనవరి 26:**కాకినాడ కలెక్టరేట్ ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ వంద అడుగుల జాతీయ జెండాను మీట నొక్కి ఆవిష్కరించి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టరేట్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కలెక్టర్ అపూర్వ భరత్, ట్రెయినీ కలెక్టర్ మానిషా, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ కార్యాలయంలో కూడా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి చిన్నారులకు చాక్లెట్లు, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎస్. రామ్మోహన్ తో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో కూడా జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**అల్లవరం, పెన్ పవర్, జనవరి 26:**గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో, పంచాయతీ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్, పాఠశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గౌరీ కుమారి ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ గౌరీ కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ముందుగా అందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మన దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజునే గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.

ఎంపిపి శేషగిరి రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రత్యేకమైన విశిష్టత ఉందని, ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించి పరిరక్షించాల్సిన బాధ్యత కలిగి ఉండాలని ఎంపిపి అన్నారు. అల్లవరం హైస్కూల్ లో నయనాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎండివో గౌరీ కుమారి, ఎంపిపి శేషగిరి రావు, జడ్పీటీసీ కొనుకు గౌతమీ, సర్పంచ్ బాలవేణి, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు



## జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన ప్రసాదానికి భక్తులు విరాళం

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 26:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వెలసిన అతి పురాతన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాల నుంచి కూడా భక్తులను ఆకర్షిస్తున్న ప్రసిద్ధ క్షేత్రంగా నిలిచింది. నిత్యం అనేక మంది భక్తులు ఈ ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. సోమవారం గుంటూరు పట్టణానికి చెందిన అబ్బరాజు రాజశేఖర్ -- కృష్ణవేణి దంపతులు శ్రీ జగన్మోహిని కేశవ స్వామి మరియు గోపాల స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి గాను వారు రూ. 10,116/- విరాళాన్ని ఆలయానికి అందజేశారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఖండవల్లి సీతారామాచార్యులు దంపతులకు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. భక్తుల సహకారంతో ఆలయంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగుతున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ప్రారంభమైన శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



**గండేపల్లి , పెన్ పవర్, జనవరి, 26:** గండేపల్లి మండలం మల్లేపల్లి కొత్తూరులో వేంచేసియున్న శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి తొమ్మిదవ వార్షిక బ్రహ్మోత్సవాలు గ్రామ పురోహితులు చింతా అరుణకుమార్ శర్మ, ఆలయ పురోహితులు వైష్ణవ దాసు నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం వీరభద్రుడు సంబరం నిర్వహించారు. భాజా భజంత్రీల తో గ్రామ పురవీధుల్లో సంబరం చేసి మల్లేపల్లి అన్నపరాజుపేటలో గల తాండ్రంగి అయ్యప్ప గద్దెకి అప్పగించడం జరిగిందని ఆల కమిటీ వారు తెలిపారు. చింతపల్లి వీరభద్రరావు, చిన సత్యనారాయణ, వెంకటరమణ, పెద్దబ్బు, చిన్నబ్బు, శ్రీను, గోవిందు, యనమదల సత్యనారాయణ, ఆలయ కమిటీ వారు, తదితరులు పాల్గొన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వం మన భారత రాజ్యాంగం గొప్పతనం



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 26 :**రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ స్ఫూర్తి యువతలో అణువణువున ఉండాలని కాట్రేనికోన మండల ప్రజా పరిషత్ కార్యాలయం పరిపాలన అధికారిణి యం సంఘ మిత్ర అన్నారు. సోమవారం మండల పరిషత్ ఆవరణంలో జరిగిన గణతంత్ర వేడుకలలో ఆమె పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే తహసిల్దార్ కార్యాలయం వద్ద రవికిరణ్, కాట్రేనికోన పంచాయతీ వద్ద కార్యదర్శి జె వివి సత్యనారాయణ, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయరాలు, ఆర్. అంబ, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ అవినాష్, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకాలు రెపరెపలాడాయి,

ఈ కార్యక్రమలలో ఎంపీపీ కోలాటి సత్యవతి, మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వర రావు, సర్పంచ్ లు గంటి వెంకట సుధాకర్ రావు, చెల్లి సురేష్, నాయకులు నల్లా నరసింహమూర్తి, వాసంశెట్టి రాజేశ్వర రావు. శీలం సూర్యనారాయణ, వంగా దుర్గా బాబు, బడుగు పుల్లారావు, జగడం బాలయ్య. వాసంశెట్టి శ్రీనివాస రావు. నల్లా హరి కిషోర్, సానబోయిన వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమాచార శాఖ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 26:**కాకినాడ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకుల కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాధికారి, డిప్యూటీ డైరెక్టర్ ఆర్వీఎస్ రామచంద్రరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ పీఆర్ఓ పి. రవి, ఏ.వి. సూపర్వైజర్ జి. ధర్మరాజు, లైబ్రేరియన్ ఎస్.కె.బి. అహ్మద్ బషీర్, సీనియర్ అసిస్టెంట్ ఇ. సురేష్, జూనియర్ అసిస్టెంట్ ఆర్.ఎస్.కుమార్, టైపిస్ట్ కె. భారతి, రికార్డ్ అసిస్టెంట్ పి.వెంకటేశ్వర రావు, డ్రైవర్ ఎం.ఎస్.పి.డి.ప్రసాద్ తో పాటు ఫోటోగ్రాఫర్లు సీహెచ్.నరేష్, జె. సతీష్ బాబు, కె.గోపీకృష్ణ, డి.సూర్య నారాయణమూర్తి, కె.లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్‌ను వెనక్కి నెట్టి సూర్య టాప్‌కు..
## కెప్టెన్సీలో టీమిండియా కెప్టెన్ వరల్డ్ రికార్డ్



**హైదరాబాద్ పెన్ పవర్:** సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలోని టీమిండియా టీ20 జట్టు వరుస విజయాలతో దూసుకెళ్తుంది. రోహిత్ శర్మ తర్వాత భారత టీ20 పగ్గాలు చేపట్టిన సూర్య జట్టును సక్సెస్ ఫుల్ గా నడిపిస్తున్నాడు. ఒక్క సిరీస్ కూడా ఓడిపోకుండా జట్టుకు విజయాలను అందిస్తున్నాడు. ఆడేది సొంతగడ్డపై అయినా.. విదేశీ గడ్డపై అయినా భారత టీ20 జట్టును ఓడించాలంటే ప్రపంచంలోని ఏ జట్టుకైనా శక్తికి మించిన పని.

రెండేళ్లుగా ఇండియా టీ20 ఫార్మాట్ లో తిరుగు లేని జట్టుగా నిలిచింది. ముఖ్యంగా సూర్య కుమార్ యాదవ్ సారథ్యంలో జట్టు ఓ రేంజ్ లో ఆడుతుంది. కెప్టెన్సీ చేపట్టినప్పటి నుంచి బ్యాటర్ గా విఫలమైన సూర్య నాయకత్వంతో జట్టుకు విజయాలను అందిస్తూనే ఉన్నాడు.

సూర్య కెప్టెన్సీలో ఇండియా ఆసియా కప్ గెలుచుకుంది. ఆ తర్వాత ఆస్ట్రేలియా వెళ్లి అక్కడ 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ ను 2-1 తేడాతో జయభేరి మోగించింది. 2025 ఏడాది చివర్లో సౌతాఫ్రికాపై ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ ను 3-1 తేడాతో నెగ్గింది. ప్రస్తుతం న్యూజిలాండ్ తో జరుగుతున్న 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో ఇండియా రెండు మ్యాచ్ లు మిగిలి ఉండగానే 3-0 తో సిరీస్ కైవసం చేసుకుంది. ఆదివారం (జనవరి 25) కివీస్ తో జరిగిన మ్యాచ్ లో ఇండియా 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో సూర్య ఖాతాలో ఒక వరల్డ్ రికార్డ్ వచ్చి చేరింది. అంతర్జాతీయ టీ20 కెప్టెన్ గా తొలి 40 మ్యాచ్ ల్లో అత్యధిక మ్యాచ్ లు గెలిపించిన కెప్టెన్ గా సూర్య రికార్డ్ సృష్టించాడు. ఇండియా టీ20 కెప్టెన్ గా సూర్య 40 మ్యాచ్ ల్లో 32 విజయాలను అందించాడు. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ (31), ఆఫ్ఘనిస్తాన్ మాజీ కెప్టెన్ అస్గహార్ ఆఫ్ఘన్ (31) లను వెనక్కి నెట్టాడు. వరల్డ్ కప్ ముందు ఇండియాకు విజయాలను అందించడమే కాదు టాప్ ఇన్నింగ్స్ ఆడుతూ సూపర్ ఫామ్ లోకి వచ్చాడు. ఇటీవలే కివీస్ తో ముగిసిన మూడు టీ20 మ్యాచ్ ల్లో సూర్య బ్యాటింగ్ లోనూ చెలరేగాడు. మరి కెప్టెన్ గా సూర్య మరిన్ని రికార్డ్స్ బ్రేక్ చేస్తాడో చూడాలి.

# శాంసన్‌కు చెక్.. వరల్డ్ కప్‌లో
## టీమిండియా ఓపెనర్లుగా ఆ ఇద్దరూ ఫిక్స్

**2026 వరల్డ్ కప్ కు 10 రోజుల సమయం మాత్రమే ఉంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ నెలకొంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ ఇండియాలోనే జరుగుతుండడంతో డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందని ఫ్యాన్స్ ఎంతో ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. ఓ వైపు న్యూజిలాండ్ తో టీ20 సిరీస్ జరుగుండగానే మరోవైపు వరల్డ్ కప్ లో టీమిండియా ఓపెనర్లు ఎవరనే విషయంలో చర్చ సాగుతోంది. వరల్డ్ కప్ లో టీమిండియా ఓపెనర్లు ఎవరో ఇప్పుడు చూద్దాం..**



**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్ తో సిరీస్ ముందువరకు వరల్డ్ కప్ కు ఓపెనర్లు కన్ఫర్మ్ అయ్యారు. అభిషేక్ శర్మతో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ దిగడం ఖాయమనుకున్నారు. అయితే ప్రస్తుతం కివీస్ తో జరుగుతున్న టీ20 సిరీస్ చూస్తే శాంసన్ వరల్డ్ కప్ లో ఆడే అవకాశాలు కనిపించడం లేదు. శాంసన్ పేలవ ఫామ్ ఇందుకు కారణం. న్యూజిలాండ్ తో ఇప్పటివరకు జరిగిన మూడు టీ 20 మ్యాటిక్ ల సిరీస్ లో శాంసన్ ఘోరంగా విఫలమయ్యాడు. మూడు మ్యాచ్ ల్లో కలిపి 16 పరుగులే చేసి పూర్తిగా నిరాశపరిచాడు. మరోవైపు ఇషాన్ కిషాన్ మాత్రం తనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకున్నాడు. తొలి టీ20లో 8 పరుగులే చేసి విఫలమైనా రెండో టీ20 లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 32 బాల్స్‌లోనే 11 ఫోర్లు, 4 సిక్సలతో 76 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. ఆదివారం (జనవరి 25) జరిగిన మూడో టీ20లోనూ 12 బంతుల్లోనే 28 పరుగులు చేయి జట్టుకు మెరుపు ఆరంభం ఇచ్చాడు. కిషాన్ దూకుడు చూస్తుంటే వరల్డ్ కప్ ప్లేయింగ్ 11లో స్థానం దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తిలక్ వర్మ జట్టులోకి వస్తే కిషన్ లేదా శాంసన్ లలో ఒకరు తప్పుకోవాలి. దీని ప్రకారం ఫామ్ లో ఉన్న కిషాన్ ను అభిషేక్ శర్మతో ఓపెనింగ్ కు పంపొచ్చు.

# ప్లేయర్ అంటే ఇలా ఉండాలి: వెనక్కి డైవ్ చేస్తూ పాండ్య సూపర్ మ్యాన్ క్యాచ్..




**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్ తో జరిగిన మూడో టీ20లో టీమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య తన ఫీల్డింగ్ విన్యాసాలతో ఆశ్చర్యపరిచాడు. ఆదివారం (జనవరి 25) గౌహతి వేదికగా బర్సపారా క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో ఒక స్టన్నింగ్ క్యాచ్ లో మైండ్ పోగొట్టాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్ లోనే ఈ సీన్ చోటు చేసుకుంది. హర్షిత్ రానా వేసిన బంతిని కాన్వే మిడాఫ్ దిశగా ఆడాడు. టైమింగ్ మిస్ కావడంతో బంతి అక్కడే గాల్లో లేచింది. మిడాన్ లో ఫీల్డింగ్ చేస్తున్న పాండ్య వెనక వైపు నుంచి డైవ్ చేసి క్యాచ్ అందుకున్నాడు. హార్దిక్ పాండ్య పట్టిన క్యాచ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్ లో తొలి ఓవర్ లో అద్భుతమైన క్యాచ్ అందుకున్న పాండ్య రెండో ఓవర్లో ఒక వికెట్ తీసుకున్నాడు. క్రికెట్ లో 3ఆ ప్లేయర్ అంటే ఎలా ఉండాలో పాండ్య చూపించాడు. బ్యాటింగ్ లో అవకాశం వచ్చినప్పుడు దుమ్ములేపే పాండ్య బౌలింగ్ లోనూ రాణిస్తున్నాడు. ఈ రెండింటితో పాటు తన ఫీల్డింగ్ విన్యాసాలతో అబ్బురపరుస్తున్నాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే న్యూజిలాండ్ తో జరిగిన మూడో టీ20లో టీమిండియా విశ్వరూపం చూపించింది. ప్రత్యర్థి కివీస్ ను పసికూనగా మార్చేసి చిత్తుచిత్తుగా ఓడించారు. 154 పరుగుల టార్గెట్ ను కేవలం 10 ఓవర్లలోనే ఫినిష్ చేశారు. ఓపెనర్ అభిషేక్ శర్మ (20 బంతుల్లో 60: 7 ఫోర్లు, 5 సిక్సర్లు), కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (26 బంతుల్లోనే 57: 6 ఫోర్లు, 3 సిక్సర్లు) విశ్వ రూపం చూపించి కివీస్ కు ఘోరమైన పరాభవాన్ని మిగిల్చారు. ఆదివారం (జనవరి 25) గౌహతి వేదికగా బర్సపారా క్రికెట్ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ లో 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించారు. బౌలింగ్ లో బుమ్రా, బిష్ణోయ్ చెలరేగేడంతో పాటు బ్యాటింగ్ లో అభిషేక్ చుక్కలు చూపించి మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. ఛేజింగ్ లో ఇండియా మూడు వికెట్లు కోల్పోయి 10 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసి గెలిచింది. ఈ విజయంతో 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ ను ఇండియా మరో రెండు మ్యాచ్ లు మిగిలి ఉండగానే 3-0 తేడాతో సిరీస్ కైవసం చేసుకుంది.



# నిఖిల్.. ప్రతీసారి ఇలానే..



టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్ గ్రాఫ్ గమనిస్తే ఒక వింతైన, ఆసక్తికరమైన సెంటిమెంట్ కనిపిస్తుంది. సాధారణంగా సినిమా వాయిదా పడితే అంచనాలు తగ్గిపోతాయని, నెగెటివ్ బజ్ వస్తుందని అందరూ భయపడతారు. కానీ నిఖిల్ విషయంలో మాత్రం కథ పూర్తిగా రివర్స్. ఆయన సినిమా ఎప్పుడు లేట్ అయితే అప్పుడు అది బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ హిట్ గా నిలుస్తోంది. 'స్వామిరారా' సినిమా నుండి మొదలైన ఈ 'డిలే' సెంటిమెంట్ ఇప్పటికీ కంటిన్యూ అవుతుండటం విశేషం.

నిఖిల్ కెరీర్‌ను మలుపు తిప్పిన 'స్వామిరారా' విడుదల కావడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. చాలా కాలం ల్యాబ్‌లోనే ఉండిపోయిన ఆ సినిమా తీరా థియేటర్లకు వచ్చాక సంచలన విజయం సాధించింది. ఆ తర్వాత వచ్చిన 'కార్తికేయ', 'సూర్య వర్సెస్ సూర్య' చిత్రాలు కూడా అనుకున్న సమయానికి రాకుండా వాయిదా పడినా సరే, బాక్సాఫీస్ దగ్గర మాత్రం నిఖిల్ కు మంచి వసూళ్లు తెచ్చిపెట్టాయి. ఈ క్రమంలో నిఖిల్ సినిమాల వాయిదా అనేది ఒక పాజిటివ్ సైన్ గా మారిపోయింది. ముఖ్యంగా 'అర్జున్ సురవరం' సినిమా పరిస్థితి చూస్తే ఈ సెంటిమెంట్ ఎంత స్ట్రాంగ్ గా ఉందో అర్థమవుతుంది. దాదాపు ఏడాదిన్నర కాలం వాయిదా పడుతూ వచ్చిన ఈ మూవీ, చివరికి థియేటర్లలోకి వచ్చి హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత పాన్ ఇండియా రేంజ్ లో హిట్ అయిన 'కార్తికేయ 2' కూడా అనేకసార్లు వాయిదా పడి రిలీజ్ అయ్యింది. ఫలితం ఏంటో మనందరికీ తెలిసిందే. అలాగే 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', '18 పేజెస్' కూడా ఇదే బాటలో నడిచి నిఖిల్ ఖాతాలో హిట్లుగా చేరాయి.ప్రస్తుతం నిఖిల్ తన 20వ చిత్రం 'స్వయంభూ'తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ సినిమా ఫిబ్రవరిలో రిలీజ్ కావాల్సి ఉన్నా, గ్రాఫిక్స్ పనుల కోసం ఏప్రిల్ 10కి వాయిదా పడింది. గ్రాండ్ విజువల్స్ కోసం మేకర్స్ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు నిఖిల్ పాత సెంటిమెంట్‌ను గుర్తు చేస్తోంది. సినిమా లేట్ అయింది కాబట్టి ఈసారి కూడా పక్కా హిట్ కొట్టబోతున్నారనే చర్చ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో మొదలైంది.ఈ సెంటిమెంట్ వెనుక అసలు రహస్యం నిఖిల్ తీసుకునే జాగ్రత్తలే అని చెప్పాలి. సినిమా అవుట్‌పుట్ సంతృప్తికరంగా లేకపోతే ఆయన రిలీజ్ చేయడానికి అస్సలు ఒప్పుకోరు. క్వాలిటీ కోసం ఎంత కాలమైనా వెయిట్ చేయడం ఆయనకు అలవాటు. అందుకే లేట్ అయినా సరే, థియేటర్లో ఆడియన్స్ కు ఒక పర్ఫెక్ట్ సినిమా అందుతుంది. నేటి జనరేషన్ ఆడియన్స్ కూడా కంటెంట్ బాగుంటే సినిమా ఎప్పుడు వచ్చినా ఆదరిస్తారని నిఖిల్ సినిమాలు ప్రూవ్ చేస్తున్నాయి.సమ్మర్ కానుకగా ఏప్రిల్ 10న రాబోతున్న 'స్వయంభూ'పై భారీ అంచనాలు ఉన్నాయి. గ్రాఫిక్స్ కోసం తీసుకున్న ఈ ఎక్స్‌ట్రా టైమ్ సినిమాకు ఏ రేంజ్ లో హెల్ప్ అవుతుందో చూడాలి. నిఖిల్ తన కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో తీస్తున్న ఈ మూవీ, తన డిలే సెంటిమెంట్ ను కంటిన్యూ చేస్తూ మరోసారి రికార్డులు తిరగరాయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ వారియర్ కథ ఏప్రిల్ లో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో వేచి చూడాలి.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965